# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 27 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 9 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# యుద్ధం మొదలు

## పాకిస్తాన్ క్షిపణి వ్యవస్థను నిర్వీర్యం చేసిన భారత్





దాయాది దుస్సాహసం,

దీటుగా బదులిచ్చిన భారత్

లాహెూర్ నుంచి కరాచీ దాకా ముప్పేట దాడులు

తారస్థాయికి భారత్, పాక్ ఉద్రిక్తతలు

పూర్తిస్థాయి యుద్ధం దిశగా పరిస్థితులు

2లో..

ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

### మూడు పాక్ ఫైటర్ జెట్లను కూల్చివేసిన

## భారత సైన్యం!

న్యూఢిల్లీ, మే 8 (ప్రభాత ఉదయం): ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి సత్వారీ, సాంబా, ఆర్‌ఎస్ పురా, ఆర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు ప్రయోగించింది. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రెండు జేఎఫ్17 యుద్ధ విమానాలను సైతం కూల్చివేసిందని సమాచారం. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల ప్రజలను సైరన్లతో భారత సైన్యం అప్రమత్తం చేసింది. ప్రజలంతా తమ నివాసాల్లోనే ఉండాలని భారత సైన్యం హెచ్చరించింది. అఖ్నూర్, కిశ్వార్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలివేశారు. అలాగే ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు.

# రంగంలోకి దిగిన ఐఎన్ఎస్ విక్రాంత్

### కరాచీ నౌకాశ్రయంలో విధ్వంసం!

న్యూఢిల్లీ, మే 8 (ప్రభాత ఉదయం): భారత వైమానిక దళం తరువాత, ఇప్పుడు నావికాదళం కూడా రంగంలోకి వచ్చింది. అరేబియా సముద్రంలో మోహరించిన ఐఎన్ఎస్ విక్రాంత్ కరాచీని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించడం ప్రారంభించింది. నావికాదళ దాడి కారణంగా, కరాచీ ఓడరేవుతో సహా నగరంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కరాచీతోపాటు ఒర్మారా ఓడరేవులపై క్షిపణులు ప్రయోగించింది భారత్ నావికా దళం. రక్షణ వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్తాన్‌లోని కరాచీ, ఒర్మారా ఓడరేవులపై ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి అనేక క్షిపణులను ప్రయోగించారు. దీని కారణంగా రెండు ఓడరేవులలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడి కారణంగా, రెండు ఓడరేవు నగరాల చుట్టూ పొగ వ్యాపించింది. ప్రజలు భయాందోళనలతో తీర ప్రాంతాలను వదిలి బంకర్ల లోపలికి పరుగులు తీస్తున్నారు. పాకిస్తాన్ నావికాదళానికి కరాచీ, ఒర్మారాలో స్థావరాలు ఉన్నాయి. వారి ఉన్నతాధికారుల ప్రధాన కార్యాలయాలు, యుద్ధనౌకలు, జలాంతర్గాములు మోహరించిన చోటు ఇదే. ఈ రెండు నావికా స్థావరాలను నాశనం చేయడం ద్వారా, ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్తాన్ నావికాదళాన్ని చాలా వరకు కుంగదీయడంలో విజయం సాధించింది.



# భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే



### ఉగ్రవాదాన్ని ఎగదోస్తే..మీకు నూకలు చెల్లినట్లే దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం

### ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్

హైదరాబాద్, మే 8 (ప్రభాత ఉదయం): ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

..మిగతా 2లో

### చెరువులు కనుమరుగైతే

# మానవాళి మనుగడ కష్టం



మూసి పునరుజ్జీవాన్ని అడ్డుకుంటున్నది ఎందుకు

నాలాల కబ్జాలతో నగర పరిస్థితి అధ్వాన్నం

హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

2



వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## ప్రజలకు వైద్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, మే 8(ప్రభాత ఉదయం) పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడం కోసం ప్రత్యేక దృష్టి సారించామని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు మీనాక్షి 60000, జ్ఞానేశ్వర్ 28000,రవీందర్ 19500 , మహేష్ సింగ్ 18000 చెక్కులను మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెఏసి వెంకన్న, అమీనుద్దీన్, శోభన్ ,దినేష్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లు

కొత్తకోట, మే 8(ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యము కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్స్ ను అమల్లోకి తెస్తుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి ఆరోపించారు .గురువారం మున్సిపల్ కార్మికుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు 8 గంటల పని దినాన్ని పక్కనపెట్టి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని ఆమె ఆరోపించారు .కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని పేర్కొన్నారు మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలని ఆమె ప్రభుత్వం డిమాండ్ చేశారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు కలిసి విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం సమ్మె వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,మున్సిపల్ కార్మిక నాయకులు కే వెంకటయ్య, శివన్న జె శ్రీను మక్బుల్ ఇస్సాకు బుచ్చన్న రమేష్ బాలస్వామి జాన్సన్ సుశీల శిరీష భాగ్యమ్మ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు



## కార్మికులకు సేవలు అందించడంలో మరింతగా కృషిచేయాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, మే8 (ప్రభాత ఉదయం) ఐఎన్టీయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి ప్రసాద్ నాయుడు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 25 సంవత్సరాలుగా చేసిన కృషికి గాను టిపిసిసి నుంచి కార్మిక శక్తి అవార్డు వరించిన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ చౌదరి, వెంకట్ మరియు వాసు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కనుమరుగైతే మానవాళి మనుగడ కష్టం

మొదటి పేజీ తరువాయి...

బుద్ధభవన్‌లో హైడ్రా తొలి పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. హైడ్రాకు సమకూర్చిన యంత్రాలు, వాహనాలను సైతం సీఎం ప్రారంభించారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మనకు మనుగడ ఉండదని, 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరాన్ని కాపాడుకునేందుకు హైడ్రా ఉపయోగపడుతోందని తెలిపారు. 76 ఏళ్లలో రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరించుకున్నామని, మంచి పరిపాలన అందించేందుకే రాజ్యాంగాన్ని అన్నిసార్లు సవరించుకున్నామని, నగరాభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రులు ఎన్నో చట్టాలు చేశారని అన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి అప్పటి నిజాం కన్నీరు పెట్టుకున్నారని, కన్నీరు పెట్టుకున్న నిజాం హైదరాబాద్‌కు మళ్లీ అలాంటి పరిస్థితి రావొద్దని భావించారని, గొప్ప ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను పిలిపించి హైదరాబాద్‌లో మూసీపై డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని గుర్తు చేశారు. పాతబస్తీ అంటే వెనుకబడిన ప్రాంతంగా పేరు స్థిరపడి పోయిందని, ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని భావించి అభివృద్ధి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. బెంగళూరులో గత ఏడాది వేసవిలో నీటికరువు వచ్చిందని, చెన్నై, ముంబయి వంటి నగరాల్లో వరదలు వస్తే2, 3 అంతస్థుల భవనాలు మునిగి పోతున్నాయని సీఎం గుర్తు చేశారు. దేశ రాజధాని దిల్లీలో కాలుష్యం పెరిగిపోయి జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, మెట్రో పాలిటన్ నగరాల్లో జీవించలేని పరిస్థితులు ఉన్నాయని, హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రానీయొద్దని భావించామని అన్నారు. హైడ్రా అంటే ఇళ్లు కూల్చేది అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేశారని, హైడ్రా అంటే ప్రభుత్వ, ప్రజల ఆస్తులు రక్షించేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వర్షం వస్తే నగరంలో కాలనీలు మునిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కాలనీలకు వెళ్లే దారులను పెద్దలు ఆక్రమిస్తున్నారని, కబ్జాకు గురైన చెరువులు, నాలాలు, కాలనీల రోడ్లను హైడ్రా రక్షిస్తోందని తెలిపారు. వర్షం వస్తే రోడ్లపై కూలిన చెట్లను హైడ్రా నిమిషాల్లోనే తొలగిస్తోందని, నాలాల ఆక్రమణ వల్లే చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలుస్తోందని, లేక్ వ్యూ మోహంతో చెరువుల పక్కన ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నారని, ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌ల నుంచి వ్యర్థాలు, నీటిని చెరువుల్లోకి వదులుతున్నారని తెలిపారు. చెరువులు, నాలాలు ఆక్రమించిన వారికే హైడ్రా అంటే భయమని, మూసీని ప్రక్షాళన చేసి నగర వాసులకు మంచి జీవితం ఇవ్వాలని భావించామని అన్నారు.

# యుద్ధం మొదలు



న్యూఢిల్లీ, మే 8 (ప్రభాత ఉదయం): ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆ సమయంలో ఆపరేషన్ సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు. కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. కాగా అర్ధరాత్రి పాకిస్థాన్ దాడి దాయాది క్షిపణి వ్యవస్థను ధ్వంసం చేసింది.

భారత్ సరిహద్దులో భారత్‌పై కాల్పులకు దిగిన పాకిస్థాన్ దీటుగా బదులిచ్చింది. భారత్ లాహోర్ క్షిపణి రక్షణ వ్యవస్థలు నిర్వీర్యం, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పీఓకే, పాక్‌లోని ఉగ్ర స్థావరాలే టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ దాడులు జరిగింది. ఈ దాడులు కేంద్రీకృతం అని, రెచ్చగొట్టడానికి కాదని, పాక్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని భారత్ పేర్కొంది. అయితే భారత రక్షణ స్థావరాలపై దాడులకు ప్రయత్నిస్తే అంతే తీవ్రంగా ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్ధరాత్రి సరహద్దు వెంబడి పాకిస్థాన్ జరిపిన కాల్పులకు భారత్ ప్రతీకార దాడులు జరిపింది.

### లాహోర్ క్షపణి వ్యవస్థ నిర్వీర్యం

పాకిస్థాన్ మోహరించిన క్షిపణి రక్షణ వ్యవస్థలు లక్ష్యంగా భారత సైన్యం దాడులు జరిపిన భారత్- లాహోర్‌లోని క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఈ నెల 7అర్ధరాత్రి నుంచి భారత సరిహద్దులపై దాడులకు పాకిస్థాన్ ప్రయత్నించింది. డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాల్పడింది. దీంతో పాక్ డ్రోన్లు, మిస్సైళ్లను నిర్వీర్యం చేసిన భారత క్షిపణి రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసిందని అధికారులు గురువారం వెల్లడించారు. పాకిస్థాన్ దుస్సాహసం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సరిహద్దు వెంబడి విచక్షణ రహితంగా కాల్పులకు తెగపడింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లై, భుజ్‌లను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నించిందని అధికారులు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులతో సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. అయితే భారత్‌పై పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లు తెలిపారు. పాకిస్థాన్‌కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలు సహా 16మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది.

### భారత్ స్ట్రాంగ్ కౌంటర్

పాకిస్థాన్ చేసిన ప్రయత్నాలను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ (గ్రిడ్, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్) తిప్పికొట్టాయని రక్షణ శాఖ తెలిపింది. గురువారం ఉదయం భారత సాయుధ దళాలు పాకిస్థాన్‌లోని అనేక ప్రదేశాలలో వైమానిక రక్షణ రాడార్లు,1 వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. భారత ప్రతిస్పందన- పాకిస్థాన్ ఎంత తీవ్రతతో చేసిందో అది స్థాయిలో ఉంది. అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే, లాహోర్‌లోని వైమానిక రక్షణ వ్యవస్థను నిర్వీర్యం అయినట్లు విశ్వసనీయంగా తెలిసిందని రక్షణ శాఖ తెలిపింది.

### ఇండియన్ ఆర్మీకి చిక్కిన పాకిస్థాన్ పైలట్!

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో దాడులకు దిగిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ ధీటుగా బదులిస్తోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది డ్రోన్లు, మిస్సైల్స్‌ను కూల్చివేసింది. అలాగే పఠాన్‌కోట్ సెక్టార్‌లో పాకిస్థాన్‌కు చెందిన మూడు ఫైటర్ జెట్లను కూల్చివేసింది. వీటిలో ఎఫ్ 16, రెండు జేఎఫ్-17 యుద్ధ విమానాలు ఉన్నాయి. వీటిలో ఎఫ్ 16లో ఉన్న పాకిస్థాన్ పైలట్‌ను భారత సైన్యం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే జలంధర్‌లో పాక్ డ్రోన్లను భారత రక్షణ వ్యవస్థను సమర్థవంతంగా అడ్డుకుంది. కాగా, పాకిస్థాన్ దాడులను భారత రక్షణ శాఖ అధికారికంగా ధ్రువీకరించింది. జమ్మూ, పఠాన్‌కోట్, ఉధమ్‌పూర్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడిందని వెల్లడించింది. డ్రోన్లు, మిస్సైల్‌తో ఈ దాడులకు తెగబడిందని చెప్పింది. మార్గదర్శకాల ప్రకారం ధీటుగా తిప్పికొడుతున్నామని స్పష్టం చేసింది. ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది.

### భారత్ పాక్ మధ్య సౌదీ మంత్రి రాయబారం

భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ, సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబ్కెర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబ్కెర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్-పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడిరచింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి, తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.




## మే 20న తిరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

కూకట్‌పల్లి, మే8 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రమిక ప్రాంతాలో మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడాతూ దేశంలోనీ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల కు నష్టం చేసే 4లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నీ డిమండ్ చేసారు. కార్మికులకు కనీస వేతనం దేశం లో అందరికీ సమాన పని కీ సమాన వేతనం గా రూ. 26000 ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం యాజమాన్యం లకు కొమ్ము కాస్తూ వారి ప్రయోనాల కోసం కార్మికులను బానిసలుగా చెయ్యడం కేంద్ర ప్రభుత్వం వక్రా బుద్ధి స్పష్టంగా అర్థం అవుతుంది అని ఆవేదన వ్యకం చేసారు. కార్మికులు అందరూ ఐక్యంగా మే 20 న జరిగిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సంఘటిత, అసంఘటిత,రాష్ట్ర వ్యాప్త రంగా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమం లో కుమార్, గణేష్, సత్యనారాయణ రెడ్డి, బాబురావు, రహీమ్, వినేష్ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## దేశ భద్రత కోసం ప్రతి ఒక్క పౌరుడు ఏకం కావాలి

### పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని సహించేది లేదు

కూకట్‌పల్లి, మే8 (ప్రభాత ఉదయం) జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుషమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ దారుణ ఘటనలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన పట్ల ఆవేదనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల మనోభావాలకు న్యాయం చేయడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదని, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలవాలి. అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ ఘటన దేశాన్ని మిగల్చిన విషాదం. ఈ అమాయకుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే ఇలాంటి క్రూరమైన చర్యలకు పాల్పడుతున్న పాకిస్తాన్ దేశానికి అక్కడ ఉన్నటువంటి ఉగ్రవాద సంస్థలకి తగిన గుణపాఠం చెప్పాలని, అందుకుగాను భారత ప్రభుత్వం, భారత సైన్యం తీసుకునే నిర్ణయాలకు ఈ దేశ ప్రజలందరూ కూడా మద్దతు పలుకుతూ కొవత్తులు వెలిగింగించి ఉగ్రముఖల దాడిలో మృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

## భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు.

# మేలు చేయడానికి వెళ్లి మృత్యువాత

**టైరు మార్చడానికి వెళితే వెనుకాల నుంచి వేగంగా వచ్చిన కారు ఢీ**
**హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17 వద్ద సంఘటన**



హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదం దృశ్యాలు

బుద్వేల్, మే 8(ప్రభాత ఉదయం): మేలు చేయడానికి వెళితే.. కీడు జరిగింది. పలితంగా ప్రాణాలు కోల్పోయాడు. అర్ధరాత్రి వేళ ఔటర్ రింగ్ రోడ్డులో ఓ ఇన్నోవా కారు ఆగిపోగా, ఏం కష్టమొచ్చిందోనని చూసి రోడ్డు దాటి పాడైన టైరు మారుస్తున్న ఓ వ్యక్తిని వెనుకాల నుంచి వేగం గా వచ్చిన మరొక కారు ఢీ కొట్టడంతో అతను అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి 2:30 గంటల సమయంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17వద్ద జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. చెంచల్ గూడ కు చెందిన ఆజం అలీ, అతని భార్య షిఫా, తమ్ముడు గౌస్ పాటు రెండు నెలల పాప కలసి మహరాష్ట్ర లోని లాతూర్ లో జరిగిన శుభకార్యానికి వెళ్లి బుధవారం రాత్రి తిరిగి వస్తున్నారు. రాత్రి 2.30 గంటలకు ఆజం అలీ ఇన్నోవా కారు ఏపీ39 ఎస్2 3002 హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17 రాజేంద్రనగర్ వద్ద దిగడానికి కొద్ది దూరంలో టైరు పగిలిపోయింది. కారు రోడ్డులో అగిపోయింది. దీంతో ఆజం అలీ, అతని భార్య షిఫా, తమ డు గౌస్ లు కారు దిగి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతలో వారి వెనుకాల ఒక షిఫ్ట్ కారు వచ్చి ఆగింది. కారు టైర్ పగిలిపోవడం చూసి ఇన్నోవా కారు వెనుకాలే షిఫ్ట్ డీజైర్ కారు ఆపి సహయం కోసం చూస్తున్నారు. అదే సమయంలో కర్నూల్ నుంచి వాహనాన్ని తీసుకువస్తున్న రికవరీ వ్యాన్ నడిపే బోయిన మనోజ్ కుమార్ (25) రోడ్డు అవతలి వైపే తన వాహనాన్ని ఆపి రోడ్డు దాటి ఏమైందని కార్లు ఆగి ఉన్న రాజేంద్రనగర్ ఎగ్జిట్ వైపు వచ్చాడు. ఇన్నోవా కారు టైర్ పగిలిపోయిందని తెలుసుకుని తన వద్ద ఉన్న జాక్ తీసుకువచ్చి ఇన్నోవా. కారు కు పగిలిపోయిన టైరును తీసి వేరే టైరు అమర్చడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇన్నోవా కారు వెనుకాల షిఫ్ట్ డిజైర్ కారు నిలిపి ఉంది. అయితే గచ్చిబౌలి వైపు నుంచి హిమాయత్ సాగర్ వైపు ఇతియోస్ కారు టీఎస్ 13ఎఫ్ బి5712 నడుపుతు వచ్చిన షేక్ మోహిద్ షిఫ్ట్ కారును ఢీ కొట్టి ఆ తర్వాత ఇన్నోవా కారును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారుకు టైరు అమర్చుతున్న సిద్దిపేట్ జిల్లా రుద్రారం కు చెందిన బొయిన మనోజ్ కుమార్ అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాదం జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై ఉన్న వాహనాలను అక్కడినుంచి తొలగించారు. మరణిం చిన బోయిన మనోజ్ కుమార్ ను పోస్టుమార్గం నిమిత్తం ఉస్మానియా మార్చూరీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఇతియోస్ కారును, కారు నడుపుతున్న షేక్ మోహిద్ ను రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును ఎస్ఐ భాను ప్రకాశ్ దర్యాప్తు చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి : రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ప్రయాణానికి బయలుదేరే ముందు వాహనం కండీషన్, పెట్రోల్, డీజీల్ ఉందో లేదో చూసుకోవాలి. వాహనాన్ని అత్యవసరంగా ఆపే పరిస్థితి వస్తే ఎమర్జెన్సీ పార్కింగ్ లోనే ఆపండి ఔటర్ రింగ్ రోడ్డు పైన వాహనం బ్రేక్ డౌన్ అయితే వెంటనే ఎమర్జెన్సీ పార్కింగ్ ఇండికేషన్స్ ఏర్పాటు చేయాలి. ఆ తర్వాత ఔటర్ రింగ్ రోడ్డు ఎమర్జెన్సీ నెంబర్ 14449 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. ఓఆర్ఆర్ పైన ఉన్న ఎస్ఓఎస్ సిస్టమ్ ద్వారా అత్యవసరం ఉన్న పరిస్థితిని తెలియజేయాలి. లేదా డయల్ 100 ద్వారా పోలీస్ కు సమాచారం ఇవ్వాలి. పోలీసులకు సమాచారం ఇస్తే వారు సరైన నిర్ణయం తీసుకోవడానికి వీలుంటుంది.



## సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 8(ప్రభాత ఉదయం)సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. గురువారం ఐడీఓసీ ఆవరణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 8న అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ స్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. మానవతా సేవలకు అతను చేసిన అపూర్వ కృషికి గుర్తుగా, మొట్టమొదటి నోబెల్ శాంతి బహుమతి ఆయనకు లభించిందని పేర్కొన్నారు.రెడ్ క్రాస్ సంస్థ విశ్వవ్యాప్త మానవతా ఉద్యమానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.విపత్తుల సమయంలో సహాయ సహకారాలు రక్తదానం, ఆరోగ్య సంరక్షణ, విపత్తు సంసిద్ధత తదితర రంగాల్లో ఈ సంస్థ చేపడుతున్న సేవలు ప్రాతినిధ్యం గొప్పవని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా బాగా సేవలందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులకు సూచించారు.హెన్రీ డ్యూనాంట్ మానవతా సేవలను అనుసరించి, బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అయ్యప్ప రెడ్డి,వరద రవి కుమార్, అక్బర్ భాషా, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా నిర్మూలనకు సహకారం అందించాలి



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను కలసిన తలసేమియా సికిల్ సెల్ సొసైటి అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్



శివరాంపల్లి రాఘవేంద్ర కాలనీ లోని తలసేమియా సికిల్ సెల్ సొసైటి కార్యాలయం వద్ద తలసేమియా బాధితులు, వారి కుటుంబ సభ్యులు

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను కలసిన తలసేమియ సికిల్ సెల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్**

బుద్వేల్, మే 8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి రాఘవేంద్ర కాలనీలో గల తలసేమియ సికిల్ సెల్ సొసైటీ గురువారం ప్రపంచ తలసేమియ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తలసేమియ బృందం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను కలిసి సహకారం అందజేయాలని కోరారు. రాఘవేంద్ర కాలనీలోని తలసేమియ సికిల్ సెల్ సొసైటీ లో జరిగిన కార్యక్రమంలో రోగులు. డాక్టర్లు, సిబ్బంది పాల్గొని ప్రతి ఒక్కరు తలసేమియ సికిల్ సెల్ సోసైటీ కి సహకారం అందజేయాలన్నారు. తలసేమియ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తలసేమియ ఇం టర్నేషనల్ ఫెడరేషన్ - 2025 టుగెదర్ ఫర్ తలసేమియా యూనైటింగ్ కమ్యూనిటీస్, ప్రయరిటైజింగ్ పేషెంట్స్ అనే దీమ్ కు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో తలసేమియ సోసైటీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, కె. రత్నావల్లి, డాక్టర్ గీతా కోలార్, డాక్టర్ సుమన్ జైన్, డాక్టర్ అజ్రా ఫాతిమా, గాయకురాలు రాగిని షిండే, సోనాల్ శివానీ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజల అభిప్రాయ సేకరణ క్యూఆర్ కోడ్-స్కాన్‌లో, ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా బాలానగర్ ఎంపిక

కూకట్ పల్లి, మే 8 (ప్రభాత ఉదయం) పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఎన్నో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది. ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ ఆఫీస్ ప్రతినిధులు రాష్ట్ర పరదిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఎంపిక చేశారు. అందులో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైందని సీఐ నర్సింహా రాజు పత్రిక ప్రకటనలో గర్వాంగా తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుపరుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ను ప్రవేశపెట్టినట్టు సీఐ పేర్కొన్నారు. రాష్టంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క ఘనత సాధించడంలో సైబరాబాద్ సిపి, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నేల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు. పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిషు, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పనితీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

## రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో అభివృద్ధికి కృషి చేస్తా : డీఎం బి.క్రిష్ణారెడ్డి

బుద్వేల్, మే 8(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ను అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన రవాణ సౌకర్యాలను కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని డిపో మేనేజర్ బి.క్రిష్ణారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అర్జీసీ బస్సు డిపో మేనేజరు గా పనిచేస్తున్న వేణుగోపాల్ హైదరాబాద్ డిపో -1 కు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో హైదరాబాద్ డిపో 1లో మేనేజరు గా పనిచేసిన బి.క్రిష్ణారెడ్డి గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బి.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, సిబ్బంది సహకారంతో డిపోను అగ్రగామి డిపో గా తీర్చిదిద్దుతానన్నారు. ప్రయాణికులు ఎలాంటి అవసరాలు, ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఎస్టీఐ సుశీల, మెకానికల్ ఇంజనీర్ నీలిమ. స్వరూప, డిప్యూటీ సూపరింటెండెంట్ శేఖర్ రెడ్డి తో పాటు సిబ్బంది. పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ బి. కృష్ణా రెడ్డిని అభినందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు



## భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

**అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 8(ప్రభాత)భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం ఇటిక్యాల మండలంలోని సతర్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి అర్జీలను స్వీకరిచి, సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భూభారతి విధివిధానాల గురించి,చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు.ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. మేధావులు, అధికారులు అధ్యయనం చేసి, డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఈ సదస్సుల్లో మాత్రం రైతులు ఎటువంటి ఫీజు లేకుండా తమ హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన ఇటిక్యాల మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్డీఓ శ్రీనివాస రావు,ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్,రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించేది లేదు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 8(ప్రభాత ఉదయం) పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా సాక్షి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అమానుషంగా దాడులు చేయటాన్ని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి ప్రెస్ క్లబ్ (కమిటీ) ఆధ్వర్యంలో ఈ విషయమై గురువారం స్థానిక కలెక్టరేట్లో విలేకరులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను కాల రాసేందుకు ఏపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రెస్ క్లబ్ నాయకులు తప్పు పట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పున రావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చర్యపై న్యాయ వ్యవస్థ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించాలని కోరారు. తనిఖీల పేరుతో వ్యక్తిగతమైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్యగా ప్రెస్ క్లబ్ నేతలు అభివర్ణించారు. నిజాలను నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లే స్వేచ్ఛ పత్రికలకు ఉందని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మండల స్థాయి నుంచి పై స్థాయి వారెవరికి ఎదురు కావద్దని ఆకాంక్షించారు. తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దురుద్దేశంతో అక్రమ పోలీసు కేసులు నమోదు చేయించడం, వారి వ్యక్తిగత వ్యాపారాలు ఇళ్లపై దాడులు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. అనుమతి లేకుండా సామాన్య పౌరుల ఇంట్లోకి సైతం చర్చకు వెళ్లే అర్హత ఎవరికీ లేదనే విషయం గమనించాలన్నారు. కార్యక్రమంలోసుమారు ఇరవై మంది ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



బుద్వేల్ శ్రీ కృష్ణ కాలనీ రోడ్డులో మురుగు నీరు

## రోడ్డుపై మురుగునీరు

బుద్వేల్, మే 8(ప్రభాత ఉదయం): బుద్వేల్ శ్రీ క్రిష్ణ కాలనీలో సిరి అపార్ట్మెంట్స్ పక్కన రోడ్డుపై మురుగునీరు నిలిచి ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమౌతున్నారు. రాజేంద్రనగర్ జలమండలి అధికారులు, సిబ్బంది స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరి భీమ్ రెడ్డి





కొత్తకోట, మే 8 (ప్రభాత ఉదయం) కొకుంట్ల మండలం రేకులం పల్లి గ్రామంలో రామకృష్ణ పురం గ్రామానికి చెందిన సీత మొగులన్న కూతురు వివాహం గురువారం జరిగింది. రామకృష్ణాపురం గ్రామంలో గొబ్బూరి స్వామి మనవరాలు లహరి (చందన) గారి ప్రధనం కార్యక్రమంలో మరియు కావలి వెంకటమ్మ కావలి భారతయ్య కూతురి ప్రధానం కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరి భీమ్ రెడ్డి పాల్గొన్నారు.

# నా మహాభారతంలో నేనే కృష్ణుడిని

## మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారంతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటికే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్ ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉ ంటాయా అనిపించేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందుకే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొచ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ర కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటాను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా. ఒకవేళ ఫ్లాప్ అయితే ఒక్క రూపాయి కూడా తీసుకోను. ఎందుకంటే సినిమా నష్టాల్లో కూడా నేను బాధ్యత తీసుకోవాలి అనుకుంటాను' అంటూ చెప్పుకొచ్చాడు అమీర్ ఖాన్. మొత్తంగా మహాభారతం ఎలా తీస్తారన్న ఆసక్తి నెలకొంది.



## హరిహరవీరమల్లు
# షూటింగ్ పూర్తి

## జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎ÷-లాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా ర్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, ÷ఎఎ÷ృ, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

# పిల్లలను కనడం... ఓ పెద్ద టాస్క్: దీపిక



బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉ ంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్క-టైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

## పాక్ నటుల వ్యాఖ్యలపై
# మండిపడ్డ సినీ వర్కర్స్

## వారికి భారత్‌లో చోటు ఇవ్వొద్దని నిర్ణయం



భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉ ండడం మాత్రమే కాదు.. ఉ గ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేరుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం కోసం ఐక్యంగా నిలబడదాం భారతీయ గాయనీగాయకులు పాక్ సింగర్స్‌తో వేదికలను పంచుకోవద్దని సూచించింది. జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608